31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 28 ఏప్రిల్ 2026 పేజీలు : 8


## గత ప్రభుత్వంలో ఆలయాన్ని పట్టించుకోలేదు

- అందరి సహకారంతో ధర్మపురి క్షేత్ర మాస్టర్ ప్లాన్ అమలు
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**చురకలు విలేకరి,ధర్మపురి,ఏప్రిల్ 28 :** గత ప్రభుత్వ కాలంలో ఏనాడు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రాన్ని పట్టించుకోలేదని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, దేవాదాయ శాఖ వైదిక సలహాదారు గోవిందుల హరి తో కలిసి మంత్రి ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాస్టర్ ప్లాన్ అమలు

2లో

## యువతకు నైపుణ్యం శిక్షణతో విదేశాల్లో ఉద్యోగాలు

- గల్ఫ్ ఏజెంట్ల బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 28 :** రాష్ట్రంలో యువతకు సాంకేతిక నైపుణ్య శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాలు సాధించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని.. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ తో కలిసి ధర్మపురిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని మంత్రి అన్నారు. ఇందులో భాగంగా బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ఆలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. పుష్కరాల ఏర్పాట్ల కోసం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. గత పాలకులు చంద్రబాబు నాయుడు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పుష్కరాలను ధర్మపురి క్షేత్రం నుంచి ప్రారంభించినప్పటికీ ధర్మపురి అభివృద్ధికి నిధులు కేటాయించలేదని మంత్రి ఆరోపించారు. గతంలో పుష్కరాల సమయంలో పనులు చేయడం వల్ల నాణ్యత లేకపోవడం, భక్తులు పుష్కరాలకు వస్తున్న సమయంలో పనులు చేయడంతో పుష్కర స్నానానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడ్డారని మంత్రి తెలిపారు. ఈసారి పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని మంత్రి అడ్లూరి తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన యువతకు స్థానికంగా ఉపాధి

2లో

## డంపింగ్ యార్డుపై కాంగ్రెస్ వైఖరి ఎండగట్టండి



- డంపింగ్ యార్డ్ రద్దు కోసం కదం ఆందోళనలు ఉధృతం చేసిన బిజెపి
- నెలరోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోదా?
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ ఏప్రిల్ 28 :** డంపింగ్ యార్డ్ అంశంపై కాంగ్రెస్ పార్టీ రెండు నాల్కల ధోరణిని ప్రజలు ప్రశ్నించాలని, ఆ పార్టీ కుట్రలను బహిర్గతం చేసి ఉద్యమం ఉధృతం చేయాలని, ప్రజా క్షేత్రంలో ఎండగట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు. హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో దాదాపు 125 ఎకరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్, వేస్ట్ టు ఎనర్జీ రద్దు కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళనలు జరిగాయి. బిజెపి మండల శాఖ పిలుపుమేరకు అన్ని గ్రామాల ప్రజలు, బిజెపి

2లో

## గింజ కటింగ్ లేకుండా వరి కొనుగోలు

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- రైతు సమస్యలపై రాజీ పడే ప్రసక్తి లేదు
- ప్రతి గింజ కొనుగోలు చేస్తాం
- కొనుగోలు జరిపిన వెంటనే ఖాతాలోకి డబ్బులు జమ
- పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణారావు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) ఏప్రిల్ 28 :** పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి, రాగినేడు ,కూరమపల్లి,అందుగులపల్లి, దేవునిపల్లి, రంగాపూర్, గౌరెడ్డిపేట,ముత్తారం, హన్మంతునిపేట,చీకురాయి గ్రామాల్లో మంగళవారం రోజున సింగిల్ విండో & హెచ్ఎసిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ప్రారంభించారు.అనంతరం పెద్దపల్లి మండలం,రంగాపూర్ గ్రామంలో 30 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల నుండి కటింగుల పేరిట కొనుగోలు సెంటర్లలో ధాన్యంను నిలువు దోపిడి చేశారని

2లో

## పుష్కరాల పనులు వేగవంతం చేయాలి

- రహదారుల నిర్మాణం కోసం కేంద్ర మంత్రులను కలుస్తాం
- ధర్మపురిలో పుష్కరాల పనులపై సమీక్ష నిర్వహించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 28 :** గోదావరి పుష్కరాల పనులతో పాటు ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలు, ఆలయ అభివృద్ధిపై అధికారులతో మంగళవారం మంత్రి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో పాటు వివిధ శాఖల అధికారులతో ధర్మపురిలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని అన్నారు. అధికారులు ఇప్పటికే తయారుచేసిన ప్రణాళికలు మరో మారు పున సమీక్షించి ఎక్కడ ఇలాంటి ఇబ్బందులు రాకుండ చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పుష్కరాలు కావాల్సిన నిధుల కోసం త్వరలోనే ముఖ్యమంత్రిని కలుస్తానని మంత్రి తెలిపారు. ధర్మపురి మండలం రాయపట్నం నుండి ధర్మపురి వరకు

2లో

## పుష్కరాల పనులు వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**ఉన్న నేషనల్ హైవే 63 అభివృద్ధి పనుల నిధుల కోసం కేంద్ర మంత్రి నితిన్ గడ్గరిని కలిసి నిధులు సమకూర్చాలని కోరుతామని మంత్రి అన్నారు. ధర్మపురి క్షేత్రం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు ఉన్న ఇబ్బందులను స్థానికులతో చర్చించి భూసేకరణ ప్రక్రియ పూర్తయ్యే విధంగా స్థానిక నేతలు చోరవ తీసుకోవాలని మంత్రి సూచించారు.

## యువతకు నైపుణ్యం శిక్షణతో విదేశాల్లో ఉద్యోగాలు

**మొదటి పేజీ తరువాయి...** లభించడంతో పాటు విదేశాల్లో సైతం ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం టాంకాం దార యువతీ యువకులకు విదేశీ భాష పై అవగాహన కల్పించి గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోకుండా ప్రభుత్వమే ఉద్యోగ భద్రత కల్పించి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని మంత్రి వివరించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి వచ్చిన సందర్భంగా మంత్రి వివేక్ కు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

**ఏటీసీల్లో అగ్రికల్చర్ కోర్స్....**

**మంత్రి వివేక్ వెంకటస్వామి...**

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో అగ్రికల్చర్ కోర్సును నూతనంగా ప్రవేశపెడుతున్నట్లు రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ తెలిపారు. తెలంగాణలో ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఎక్కువగా ఉన్నందున ఏటీసీల్లో అగ్రికల్చర్ కోర్స్ ప్రవేశపెడుతున్నట్లు మంత్రి తెలిపారు. 1400 ఏళ్ల చరిత్ర కలిగిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం సంతోషకరమని మంత్రి తెలిపారు. టామ్ కామ్ ద్వారా జగిత్యాల జిల్లా నుండి 30 మందికి శిక్షణ ఇవ్వడానికి అభ్యర్థులను ఎంపిక చేయాలని మంత్రి వివేక్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్,మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్,నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అద్దె బకాయిలు అందజేత



**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఏప్రిల్, 28 :** న్యూ ఉస్మాన్ సెట్ షాపింగ్ కాంప్లెక్స్ మున్సిపల్ టాక్స్ బకాయిల ను మూడు లక్షల 65 వేల 300 రూపాయల చెక్కు ను జామే మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మున్సిపల్ చైర్ పర్సన్ రెంటాల సుహాసిని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ లకు కమిటీ నాయకులు అందించారు. హుజురాబాద్ పట్టణంలో మంగళవారం రోజు జామే మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ కార్యాలయంలో హుజురాబాద్ జామే మసీద్ ఈద్గా కబ్రిస్తాన మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఉన్న న్యూ ఉస్మాన్ సెట్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు ఓల్డ్ షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించిన మున్సిపల్ టాక్స్ చెక్కును మున్సిపల్ చైర్ పర్సన్ రెంటాల సుహాసిని మనోజ్ రావు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ మేనేజర్ భూపాల్ రెడ్డి ఆర్ ఐ రమేష్ లకు జామే మస్జిద్ ఈద్గా కబ్రుస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ చెక్కును అందజేసిన వారిలో జామే మస్జిద్ కమిటీ నాయకులు మహమ్మద్ హబీబ్ రఫీ మున్ను మొహమ్మద్ ఇర్ఫాన్ మహమ్మద్ హర్షద్ సమక్షంలో మూడు లక్షల 65 వేల 300 రూపాయల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ మే 28 తేదీ రోజున బక్రీద్ ఈదుల్ జుహా పండుగ సందర్భంగా ఈద్గా ఆవరణములో గత రంజాన్ పండుగ సందర్భంగా ఎలాగా ఏర్పాట్లు చేశారో అలాగనే అన్ని రకాల ఏర్పాటులను చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ రెంటాల సుహాసిని మనోజ్ రావు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు తప్పకుండా బక్రీద్ పండుగ సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లను చేపిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ రెంటాల సుహాసిని మున్సిపల్ కమిషనర్ ముసబ్ అహ్మద్ జామే మస్జిద్ కమిటీ నాయకులకు హామీ ఇచ్చారు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కూడా మున్సిపల్ నూతన పాలక వర్గం వారు కూడా మా యొక్క పనులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని ప్రతి ఒక్కరికి మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు

# గత ప్రభుత్వంలో ఆలయాన్ని పట్టించుకోలేదు

**మొదటి పేజీ తరువాయి...**తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారని మంత్రి అడ్లూరి తెలిపారు.ఇందులో భాగంగా గోదావరి తీరంవెంట ఉన్న పలు ఆలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారని మంత్రి వివరించారు. గోదావరి తీరంలో ఉన్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం మాస్టర్ ప్లాన్,టెంపుల్ సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని మంత్రి వివరించారు. బాసరలోని సరస్వతి అమ్మవారు కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం,వేములవాడ



శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్య మంత్రి నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ అమలుతో పాటు టెంపుల్ సిటీ నిర్మాణ పనులకు ప్రణాళికలు తయారు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ తోపాటు పలువురు అధికారులు కలిసి మాస్టర్ ప్లాన్ అమలు తీరును పరిశీలించి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారని మంత్రి వివరించారు. ధర్మపురిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రజల నుంచి సహకారం కావాలని మంత్రి కోరారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజల సహకారంతో ధర్మపురి క్షేత్ర మాస్టర్ ప్లాన్ అమలతో పాటు టెంపుల్ సిటీ నిర్మాణ పనులు చేస్తామని మంత్రి వివరించారు.ఆయన వెంట జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్,మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్,మాజీ జడ్పీటీసీ రాజేందర్, ఆలయ మాజీ చైర్మన్ జక్కు ,ఆలయ కార్యనిర్వాహక అధికారి సంకటల శ్రీనివాస్, కౌన్సిలర్ లు చిపిరిశెట్టి రాజేష్,కొమిరెల్లి పవన్,ఒజ్జల లక్ష్మణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డుపై కాంగ్రెస్ వైఖరి ఎండగట్టండి

**మొదటి పేజీ తరువాయి...**శ్రేణులు ధర్నా రాస్తారోకో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు జిల్లాల చెత్తను ఇక్కడికి తరలించి వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును చేపట్టి హుజురాబాద్ భవిష్యత్తును నాశనం చేయాలనే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికే ప్లాంట్ నిర్మాణం కోసం 125 ఎకరాల భూసేకరణ జరిగిందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ పల్లె ప్రజలను కన్నీరు పెట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యాలపై పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. నాలుగు జిల్లాల చెత్తను తీసుకొచ్చి ఇక్కడే వేస్తే పరిసర గ్రామాల ప్రజల పరిస్థితి ఏమిటి? ప్రజలు, పిల్లలు, వృద్దులు ఎలా జీవిస్తారు? వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతుల పరిస్థితి ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు.

**ప్రణవ్ వ్యాఖ్యలు ఖండిస్తున్నాం : గంగాడి**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. డంపింగ్ యార్డ్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్కు ఉన్న తేడా ఏమిటో కాంగ్రెస్ నేత ప్రణవ్ స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ లేకుండా వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్ట్ నిర్మిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. వేస్ట్ అంటేనే చెత్త అని, చెత్తను ఇక్కడ డంపింగ్ చేస్తేనే.. విద్యుదుత్పత్తి జరుగుతుందని, చెత్తను కాల్చడం వాళ్ళ, తరలించడం వలన కాలుష్యం వస్తుందని, అందుకే రైతులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. జవహర్ నగర్ కాలుష్యం కాంగ్రెస్ నేత ప్రణవ్ కు కనిపించడం లేదా? ఒకసారి అయన వస్తే.. అక్కడికి ఆయనను తీసుకువెళ్లి ప్రజలతో మాట్లాడిస్తామని, జవహర్ నగర్ లో ఏర్పాటు చేసినట్టే.. హుజురాబాద్ లో ఏర్పాటు చేస్తున్నారన్న విషయం ఆయనకు తెలియదా అని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేయదలుచుకున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు ప్రణవ్ అనుకూలమా..? వ్యతిరేకమా? ఈ విషయంపై కాంగ్రెస్ బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ తెచ్చిందని కాంగ్రెస్ ప్రచారం చేస్తోందని, ఐతే.. వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు ప్రతిపాదన కాంగ్రెస్ తెచ్చిందా? అని అయన ప్రశ్నించారు. గ్రామాల్లో ప్రజలు గత నెల రోజులుగా డంపింగ్ యార్డ్ వద్దని గగ్గోలు పెడుతుంటే.. జేఏసీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని మార్చుకొని ,డంపింగ్ యార్డ్, వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గంగాడి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి కొండాల్ రెడ్డి, తూర్పాటి రాజు నాయకులు రాముల కుమార్, రావుల వేణు, గంగిశెట్టి ప్రభాకర్, గంగిశెట్టి రాజు, యాంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, నరాల రాజశేఖర్, సబ్బని రమేష్, నల్ల సుమన్, కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, కౌన్సిలర్ పంజాల మనోజ్, విజేందర్ రెడ్డి, తూముల వెంకట్రావు, నరెడ్ల చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గింజ కటింగ్ లేకుండా వరి కొనుగోలు

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చెమటగా మార్చి రైతులు పండించిన పంటలను కటింగుల పేరిట బిఆర్ఎస్ పెద్దలు దోచుకు తిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల విషయంలో తాను ఏనాడు రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతులకు కూడా సంపూర్ణమైన నమ్మకం విశ్వాసం తనపై ఉందన్నారు.పెద్దపల్లి నియోజకవర్గం లోని ప్రతి ఒక్క రైతు కూడా తనను రైతుబిడ్డగా చూడటం సంతోషంగా ఉందన్నారు. రైతుల విశ్వాసం పూర్తిగా చూరగొనడం తన అదృష్టమన్నారు. అయితే రైతు సమస్యలను పరిష్కరించడంలో తన కష్టాన్ని కూడా గుర్తించాలని ఆయన ప్రజలను కోరారు.



కొనుగోళ్ల విషయంలో రైస్ మిల్లర్ నుండి ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సన్న వడ్లకు బోనస్ అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.అలాగే, రైతు భరోసా విషయంలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన కోరారు. విడతల వారిగా రైతు భరోసా ను ప్రభుత్వం విడుదల చేస్తోందని చెప్పారు. అలాగే సెంటర్లలో కొనుగోలు పూర్తయిన వెంటనే ఒకటి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో గతంలో పోలిస్తే బిఆర్ఎస్ హయాంలో రోజుల తరబడి డబ్బుల కోసం రైతులు పడిగాపులు కాశారని అన్నారు. రైతులు తరచూ వరి పంట కాకుండా పంటల మార్పిడి పై శ్రద్ధ చూపాలని కోరారు. సేంద్రియ ఎరువులను వాడితే భూసారం పెరుగుతుందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అలుపెరుగని కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇంటింటికి ఇసుకను సులభతరం చేసిన ఘనత కూడా తమదేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు అహోరాత్రులు కష్టపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, సింగల్ విండో అధికారులు నూగిల్ల మల్లయ్య, కూర మల్ల రెడ్డి,అరె సంతోష్ ,కట్కూరి సుధాకర్ రెడ్డి,బండారు రామూర్తి,గుజ్జుల కుమార్, గంట రమేష్,,సందవేనా రాజేందర్,అర్కూటీ సంతోష్, ప్రమేష్, విజయ్,ఆయా గ్రామలా సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు,నాయకులు విజయ్, కుమార్, రాయాలింగు, అంజయ్య సంతోష్, అభిలాష్, కుమార్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడి

**-పొలాస వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సౌజన్య**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (28) :** సేంద్రియ వ్యవసాయం తో పంటల అదికదిగుబడి వస్తుదని పొలాస వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సౌజన్య అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.రానున్న వానాకాలం సీజన్ దృష్ట్యాపలు అంశాల పైన రైతులకి అవగహన కల్పించారు. సరియైన మోతాదులో యూరియా వాడకం,నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం,మార్కెట్లో డిమాండ్ కలిగిన అధిక దిగుబడి పొందే వరి రకాల సాగు, మితంగా క్రిమిసంహారక రసాయనాల వినియోగం,సేంద్రియ వ్యవసాయం తదితర అంశాల పైన పొలాస వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సౌజన్య అవగాహన కల్పించారు.మొక్కజొన్నలో మోతాదుకు మించి విచక్షణ రహితంగా ఏరియా వాడుతున్నారు అని ఎకరానికి మూడు నుంచి నాలుగు బస్తాలు మాత్రమే వాడాలి అని అలాగే నానో యూరియా వాడాలి అని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగు రైతులకి లాభదాయకంగా ఉంటుందని రైతులు ఆయిల్ ఫామ్ సాగికి ముందుకు రావాలి అని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్,ఏఈఓ వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రండి హిందూ సమ్మేళనం విజయవంతం చేద్దాం

**- బస్తీల వారీగా బొట్టుపెట్టి మరి ఆహ్వానం**

**- హిందూ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా తరలిరావాలని ఆహ్వానం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో బుధవారం రామల యం సమిపంలో నిర్వహించే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి కుటుంబ సమేతంగా వేలాదిగా తరలి రావాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం వేములకుర్తి, ఇబ్రహింపట్నం,అమ్మకపెట్ తదితర గ్రామలలో కరపత్రాలు అందచేస్తు సమ్మెలనంకు రావలని ఆహ్వానించారు.వేములకుర్తి గ్రామంలో బస్తిల వారిగా మహిళలు,చిన్నారులు తిరుగుతూ బోట్టు పెట్టి మరి సమ్మెళనం కు రావలని కోరారు.అభయ హిందూ సేన ఫౌండర్ భగవద్గీత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధామనోహర్ దాస్,ముఖ్య వక్త మచ్చ జ్యోత్న్న శశిధర్,ప్రధాన వక్త జిన్న సత్యనారాయణ రెడ్డిలు హిందూ సమ్మెళనంకు హాజరవుతారని,సమ్మెలనం లో జోతిప్రజ్వలన,గోపుపుజ మహోత్సవం,సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,ధర్మ ప్రబోధిత సాంస్కృతిక కార్యక్రమాలు,స్వామీజీ, వక్తల ప్రసంగాలతో హిందూ సమ్మెళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమ్మెలనంకు డివిజన్ పరిదిలోని అన్ని గ్రామాల హనుమాన్,అయ్యప్ప, శివ తదితర దీక్షాపరులు,యువజన సంఘాలు,భజన బృందాలు,హిందూ సంఘాలు కుటుంబ సభ్యులతో హాజరు కావాలన్నారు.కార్యక్రమం అనతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# కోరుట్ల కాంగ్రెస్‌లో 'వలస' చిచ్చు..

**-సీనియర్లను కాదని వలస నేతలకు పెద్దపీట వేస్తారా..?**

**-కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 28 :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు రచ్చకెక్కాయి..పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న సీనియర్లను విస్మరించి, ఇతర పార్టీల నుంచి వచ్చిన వలస నేతలకు పదవులు కట్టబెట్టడంపై స్థానిక నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, కిషన్ సెల్ పట్టణ అధ్యక్షులు కొమ్ముల సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు షాకీర్, బర్ల సాయన్న తదితరులు పాల్గొని అధిష్టానం తీరును ఎండగట్టారు.

**వలస నేతలకే ప్రాధాన్యమా.?**

**సీనియర్ల ఆవేదన..**

కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారిని పక్కనబెట్టి, ఇతర పార్టీల నుండి వలస వచ్చిన వారికి పదవులు ఇవ్వడం తగదని నేతలు హెచ్చరించారు. 40 ఏళ్లుగా కాంగ్రెస్ సిద్ధాంతాల కోసం పోరాడిన సీనియర్ కార్యకర్తలు నేడు గుర్తింపు లేక ఇంటికే పరిమితమ య్యారని, ఇది పార్టీకి గొడ్డలిపెట్టులా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**గణనీయంగా తగ్గిన కాంగ్రెస్ ఓటు బ్యాంకు..**

కోమిరెడ్డి జ్యోతి విజయం తర్వాత ప్రజల్లో ఆదరణ పొందే బలమైన నాయ కత్వం నియోజకవర్గంలో కరువైందని నేతలు విశ్లేషించారు. దీని ప్రభావం కాంగ్రెస్ పార్టీ ఫలితాలపై స్పష్టంగా కనిపిస్తోందని వారు గుర్తు చేశారు.

**మూడో స్థానానికి పతనం....**

ఒకప్పుడు కంచుకోటలా ఉన్న కోరుట్లలో కాంగ్రెస్ ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో మూడో స్థానానికి పడిపోయిందని, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మెట్ పల్లి పట్టణంలో మొత్తం 26 వార్డులకు గాను కేవలం 6 స్థానాలకే పరిమితమవడం పార్టీ బలహీనతకు నిదర్శనమని పేర్కొన్నారు.

**ముఖ్యమంత్రికి, పీసీసీ అధ్యక్షుడికి పార్టీ నాయకుల అభ్యర్థన....**

కోరుట్ల నియోజకవర్గంలోని కాంగ్రెస్ ?పార్టీని బలోపేతం చేయాలంటే ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు ప్రారంభించాలని నేతలు కోరారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వెంటనే స్పందించి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాబోయే నామినేటెడ్ పదవుల్లో ఏళ్ల తరబడి కష్టపడిన సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడే క్షేత్రస్థాయిలో కేడర్‌కు భరోసా కలుగుతుందని స్పష్టం చేశారు. పార్టీని నమ్ముకున్న వారిని కాదని, అవకాశవాద రాజకీయాల కోసం వచ్చే వారికి పెద్దపీట వేస్తే భవిష్యత్తులో కార్యకర్తలు పార్టీకి దూరం అవుతారని ఇప్పటికైనా అధిష్టానం మేల్కోవాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం అన్నారు. ?ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు యామ రాజయ్య, ఎర్రోళ్ల హనుమండ్లు, ఎం.డి.షాకీర్, బర్ల సాయన్న, కిషన్ సెల్ పట్టణ అధ్యక్షులు కొమ్ముల సంతోష్ రెడ్డి, అందె మారుతీ బాపూజీతో పాటు పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేశపూర్ గ్రామంలో యామపుర్ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని రైతులు ప్రారంభించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి పోశేట్టి, నాయకులు బోనగిరి భూమేష్,ఉపసర్పంచ్ బజన్నోల శ్రీధర్,రైతులు కౌడా గంగారాం ,దాసరి అచ్చున్న ,పాడేద్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీ.. వ్యక్తి మృతి



**చురకలు విలేకరి, మల్లాపూర్,ఏప్రిల్ 28 :** ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నడికూడా గ్రామానికి చెందిన బంజ గంగారాం ఆర్ డబ్యూ ఎస్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. తన విధుల్లో భాగంగా మంగళవారం మండలంలోని పాత దంరాజ్ పల్లి గ్రామనికి డ్యూటీకి వెళ్తున్న క్రమంలో ఇసుక లోడ్ తో వస్తున్న ట్రాక్టర్ డి కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఆలయ పారిశుద్ధ్య కార్మికుల కూలీ పెంపు

**-దేవాదాయ కమిషనర్‌ను సన్మానించిన కార్మికులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఏప్రిల్ 28 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో పారిశుద్ధ్య కార్మికుల రోజువారి కూలీలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయంలో సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల రోజు కూలీని రూ.295 నుండి రూ.350కు పెంచడం పట్ల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి, స్థానిక సర్పంచ్కు కృతజ్ఞతలు తెలిపారు. తమ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం తమకు ఎంతో ఊరటనిచ్చిందని వారు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు లక్ష్మణ్ ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# డీజిల్ కొరత...?ఎక్కడ చూసినా నో స్టాక్‌బోర్డ్‌లు

## - క్యూ కట్టి మరి డీజిల్ తీసుకుంటున్న రైతులు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (28) :** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. జిల్లా కేంద్రంతోపాటు మండలాల్లోని పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు పెట్టారు.జిల్లావ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ దొరకక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. జిల్లాలో సుమారు 150 నుంచి 200 హార్వెస్టర్లు వరి కోస్తున్నాయి. వీటికి డీజిల్ అవసరం కావడంతో రైతులు 20 నుంచి 50 లీటర్ల క్యాన్లను తీసుకొని ఎక్కడ పంపు తెరిచి ఉన్నా అక్కడికి వెళ్లి క్యూ కడుతున్నారు.



**బంకుల ముందు రైతుల ఇక్కట్లు...**

ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో ఉన్న రెండు బంకుల ముందు తదితర గ్రామాల్లోని రైతులు పెట్రోల్, డీజిల్ కోసం బంకుల్లో బారులు తిరారు.సోమవారం నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైతులు డీజిల్ కోసం ఇతర ప్రాంతాలకు వెళు తున్నారు.దీంతో అక్కడ క్యూలైన్లలో వేచి ఉండాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. హార్వెస్టింగ్ జరిగే సమయం, పంటలు దుస్థితిని సమయంలో డిజిల్ కొరగా ఉండడంతో రైతులకు ఇక్కట్లు తప్పటం లేదు.



# పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలనపై అవగాహన

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 28 :**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామంలో గంజాయి నిర్మూలనపై స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ ఐ ఉదయ్ కుమార్ ఈ కార్యక్రమం చేపట్టారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకొంటున్నారని,మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించి అవగాహన కల్పించారు.గంజాయి వినియోగం ఆరోగ్యాన్ని,కుటుంబ వ్యవస్థను,భవిష్యత్తును నాశనం చేస్తుందని వివరించారు.అదేవిధంగా, ఎవరైనా గంజాయి సాగు,రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు తమపరిసర ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తునూర్ గ్రామసర్పంచ్ వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి,గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.




## కల్వర్ట్ నిర్మాణానికి భూమి పూజ



**చురకలు ప్రతినిధి కోరుట్ల,ఏప్రిల్,28 :** కోరుట్ల పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ సమీపంలో రూ. 3 లక్షల 70 వేల వ్యయంతో నిర్మించనున్న కల్వర్ట్‌కు మంగళవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్‌తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, స్థానిక వార్డు కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి, ప్రభాకర్, తోట గంగాధర్, తెడ్డు విజయ్, నజ్జు, ఎలిశెట్టి భూమిరెడ్డి,అతిరాజం నర్సయ్య తదితరులు హాజరయ్యారు.మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోకొనుగోలుకేంద్రాలు ప్రారంభించిన నాయకులు, దాన్యం కొనగోళ్ల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నట్లు వెల్గటూర్ మాజీ ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఆరోపించారు. గత ఇరవై రోజులుగా వరికోతలు మొదలయ్యి దాన్యం కేంద్రాలకు తరలించినప్పటికి కొను గోళ్లు చేపట్టకపోవడంవిచారకరమని పేర్కొన్నారు.మండు టెండలతో, మరోపక్కవర్షాలు కురిసే పరిస్థితి ఉందని వాతావరణశాఖ వెల్లడించ డంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఇలాంటిపరిస్థితిలో సంబంధిత అధికా రులు,ప్రజాప్రతినిధులు దాన్యంకొనుగోళ్లు చేపట్టి రైతులనుఆదుకోవాలని కోరారు.

## విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు పాఠశాలల్లోని అన్ని క్లాసుల విద్యార్థులకు మొదటి రెండవ ర్యాంకు వచ్చిన విద్యార్థులను తరగతి క్లాస్ టీచర్స్ ను ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్ డైరెక్టర్లు అభినందించారు అందరూ విద్యార్థులకుమంచి మార్కులు తీసుకురావడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైనందున విద్యార్థులు ఎండలో తిరగవద్దని అన్నారు తమ తల్లి తండ్రి కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి వేసవికాలం సెలవులను వినియోగించు కోవాలని అన్నారు విద్యార్థులు ఫోన్లకు బానిసలు కావద్దని ఫోన్లు వాడితే అనారోగ్యాలకు గురవుతారని తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఫోన్లు ఇవ్వవద్దని సూచించారు సమయానికి తిని ఇంటి ఆవరణలో ఉండలేని సమయంలో ఉదయం సాయంకాలం వేల ఆటలపై శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నైమా అస్రాఫ్ ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ సంతోష్ పీఈటీలు భరత్ కుమార్ రాకేష్ దివ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## రైతువేదికలో రైతునేస్తం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 28 :** కొడిమ్యాల మండలంలోని కోడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.ఈ సందర్భంగా వచ్చే వానకాలంలో సన్నరకం వరి ని ఎక్కువ మొత్తం లో సాగు చేయాలని సూచించారు. బిపిటీ-5204, తెలంగాణ సోనా, హెచ్ఎమ్, జై శ్రీరామ్, జగిత్యాల సన్నలు, జెజిఎల్ 1798, కెఎన్ఎం 1638 వంటి సన్న రకాల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నానో యూరియా మరియు ప్రకృతి వ్యవసాయ లో సాధిస్తున్న విజయగాథలను ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి, ఏఈవోలు రాజేష్, శ్రీలత, గ్రీష్మ, తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** జగిత్యాల పట్టణంలోని లడ్డుఖాజా చౌరస్తా వద్ద మంగళవారం సామాజిక సేవకులు సూర్య శివశంకర్కు రూ.15వేల సెల్ఫోన్ దొరకగా, ఫోన్ ను జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ హబీబోద్దీన్ కు అందించారు. దొరికిన సెల్ఫోన్ కొత్తకొండ శ్రీనివాస్ గౌడ్ కు చెందినది కావడంతో పోలీస్ స్టేషన్లో శ్రీనివాస్ గౌడ్ కు సెల్ఫోన్ అందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నజీర్ ఖాన్, నక్క శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ కమిషనర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 28 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి విచ్చేసిన దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హన్మంతరావును రాష్ట్ర మేజర్ టెంపుల్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనార్థం ఆలయానికి వచ్చిన కమిషనరు జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో-చైర్మన్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, నాయకులు చెక్కిల అశోక్, కుండీ హరిహరనాథ్, సునీల్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రత డ్రగ్స్‌రహిత తెలంగాణ వారోత్సవాలు

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఎల్లారెడ్డిపేట అంబేద్కర్ భవనంలో నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి డబ్ల్యు ఓ లక్ష్మీరాజం,హబ్ కోఆర్డినేటర్ రోజా తహసిల్దార్ సుజాత,ఎంపిడిఓ సత్తయ్య ఈ ఓ వనిత ఐసిడిఎస్ కౌన్సిలర్ భార్గవి,స్థానిక సర్పంచ్ ఎనగందుల నరసింహులు,వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ ఎం లు ఆశాలు సిఏలు,గర్భిణీలు, బాలింతలు,కిశోర బాలికలు, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పూర్వ ప్రాథమిక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం



జరిగింది.దీనిలో భాగంగా 28-04-2026 టీం టీనేజ్ ప్రెగ్నెన్సీ ప్రేమ పేరుతో మోసాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బాలింతలు గర్భిణీలు కూడా తమ అంగన్వాడి నుండి తీసుకుంటున్న పోషక పదార్థాలపై చర్చించడం జరిగింది.ఈ ప్రోగ్రామ్ తర్వాత డి డబ్ల్యూ ఓ అంగన్వాడి సెంటర్లు తనిఖీ చేయడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా సంక్షేమ అధికారి... బాలల భద్రత డ్రగ్ రహిత తెలంగాణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా సంక్షేమఅధికారి లక్ష్మీరాజం ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఎల్లారెడ్డిపేట 7వ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి లబ్ధిదారులకు గర్భిణీలకు బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు అంది స్తున్న సరుకుల నాణ్యతను పరిశీలిం చారు.కోడిగుడ్ల పరిమాణము,నాణ్యతను పరిశీలించారు.ఆహార పదార్థాలు వాటి నాణ్యతను,పరిమాణాలను పరిశీలించి అంగన్వాడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి లబ్ధిదారు టిఫిన్ బాక్స్ రూపంలో ఇంటికి తీసుకుని వెళ్లకుండా అంగన్వాడీ కేంద్రంలోనే భోజనాలు స్పాట్ ఫీడింగ్ చేయాలని కోరారు.

## సమాజంలో అక్షర జ్ఞానం లేని జితు ముండా లాంటి అమాయకులు ఇంకా ఎందరో,,,,,

**-బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులు ఇవ్వడానికి బ్యాంకు రూల్సు ఒప్పుకోకపాయె -డెత్ లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌ల వ్యవహారం తెలియని గిరిజన అమాయకుడు జితు ముండా**

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 : బ్యాంకు అధికారులు చనిపోయినట్లు ఆధారాలు తెమ్మంటే డెత్ లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌ల వ్యవహారం తెలియని ఆ గిరిజన అమాయకుడు జితు ముండా ఏకంగా పూడ్చి పెట్టిన శవాన్ని బ్యాంకు అధికారుల వద్దకు ఎత్తుకెళ్లిన వైనం వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్‌లల్లో వైరల్ అవుతున్న వైనం ఇది,ఒడిశాలోని కియోంజర్ జిలా దియానాలీ గ్రామానికి చెందిన జితు ముండా(50)అనే గిరిజన వ్యక్తి మరణించినట్టు ఆధారాలు కావాలి అని బ్యాంకువారు అడిగారు ప్రభుత్వ నియమాలు ఈ వ్యవస్థ తీరుతెన్నులు తెలియని అమాయకుడు తన సోదరి కల్రా ముండా గత జనవరిలో అనారోగ్యంతో మరణించింది అయితే ఆమె పేరున ఒడిశా గ్రామీణ బ్యాంక్ ఖాతాలో ఉన్న సుమారు 20,000 నగదు ను తీసుకోవడానికి ప్రయత్నం చేసాడు.కానీ అలా ఇవ్వడానికి బాంకు రూల్సు ఒప్పుకోవు అని బ్యాంకు అధికారులు తిరస్కరించారు.జితు ముండా పదే పదే ప్రయత్నం చేయడం తో ఆమె చనిపోయినట్టు ఆధారాలు తీసుకొనిరా అప్పుడు నీకు డబ్బులు ఇవ్వడం వీలు అవుతుంది అని సమాధానం చెప్పారు.సోదరి మరణించినట్టు ఆధారాలు అంటే డెత్ లీగల్ హెయిర్ సర్టిఫికెట్ ల వ్యవహారం తెలియని ఆ గిరిజన అమాయకుడు తేదీ 27 -04-2026 సోమవారణ ఏకంగా తన సోదరి కల్రా ముండాను సమాధిలో పాతిపెట్టిన శవాన్ని త్రోవ్వి తీసుకుని బ్యాంకుకు వెళ్లాడు.ఈ వీడియో వైరల్? అవ్వడంతో ప్రభుత్వం-బ్యాంకు తీరు పై చాలా విమర్శలు వచ్చాయి.అనుమతి లేకుండా శవాన్ని తీసినందుకు జితు ముండాపై కేసు నమోదుకు ప్రయత్నాలు కూడా జరిగాయి అయితే పోలీసు ఉన్నతాధికారుల జోక్యం తో కేసు నమోదు చేయకుండా సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడి జితూ ముండా కు డెత్ లీగల్ హెయిర్ సర్టిఫికెట్ ఇప్పించే ఏర్పాట్లు చేసారు



అనంతరం బ్యాంకులోని డబ్బులు ఇప్పించేశారు.మీకు తెలుసా ..!?ఇలా బ్యాంకుల నుంచి తిరిగి తీసుకొని బ్యాంకు బ్యాలెన్సు 72 వేల కోట్లు ఉన్నాయటా అలాగే క్లెయిమ్? చేయని టిడిఎస్ అమౌంట్ 3 వేల కోట్లు ప్రభుత్వం వద్ద వున్నాయటాఇలా సుమారు లక్ష కోట్ల రూపాయలు ప్రజలకు చెందిన డబ్బు ప్రభుత్వం దగ్గర ఉందని అవి పేద ప్రజలకు పంచాలని పలువురు అంటున్నారు.

# ఆపదలో ఆదుకుంటున్న హెల్పింగ్ హాండ్స్

చురకలు ప్రతినిధి ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 28 : ఎవరికైనా ఆపద వచ్చిందంటే ముందు వరుసలో ఉండేది హెల్పింగ్ హాండ్స్ అని కమాన్ పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్ మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రం గౌడ్ స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు.మంగళవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని హనుమాన్‌నగర్ కు చెందిన జంగపల్లి లక్ష్మి--ఆశాలు చిన్న కుమార్తె జంగపల్లి మౌనిక (18) హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందడం స్థానికంగా విషాదాన్ని నెలకొల్పింది. యువతి అకాల మరణం గ్రామ ప్రజలను తీవ్రంగా కలిచివేసింది.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ ముందుకు వచ్చి మానవతా



సేవను చాటింది. సంస్థ అధ్యక్షుడు నారగోని సతీష్ నేతృత్వంలో సభ్యులు రూ.1,01,100 ఆర్థిక సహాయాన్ని సేకరించి, మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్ సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి తోడుగా నిలిచి, వైద్య సహాయం అవసరమైన వారికి అండగా నిలుస్తూ సమాజంలో మానవతా విలువలను పెంపొందించే దిశగా కృషి చేస్తున్న హెల్పింగ్ హాండ్స్ సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు.సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. హెల్పింగ్ హాండ్స్ చేసిన ఈ సహాయం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు.ఈ సందర్భంగా మౌనిక కుటుంబానికి సహాయం చేసిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు అధ్యక్షులు నారగోని సతీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఎస్ఐ కొట్టె ప్రసాద్ మాట్లాడుతూ, మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఎంతో అవసరమని, ఇలాంటి సేవా సంస్థలు మరింత ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్యాల విజయ్ గౌడ్, మహమ్మద్ జావీద్, దయ్యాల రాజు, గరిగంటి విష్ణు, నల్లవెల్లి ఈశ్వర్, సయ్యద్ నజీబ్, జంగపెల్లి సది, అజయ్, అనిల్,యశ్వంత్, రాకేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు జన్మదిన వేడుకలు



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 : గంభీరావుపేట మేజర్ గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.నిండు నూరేళ్లు మరేన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా ఆంధ్ర ప్రభ స్టాపర్ బుగ్గ కృష్ణ మూర్తిశర్మ చురకలు ప్రతినిధి బండారి బాల్ రెడ్డి,ఎల్లారెడ్డిపేట దిశ విలేకరి పెంటం శ్రీనివాస్ ఎన్ కృష్ణమూర్తి బిజెపి నాయకులు గంట అశోక్,గంభీరావు పేట మాజీ ఉపసర్పంచ్ సింగారం నాగరాజుగౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్తూరి ప్రవీణ్ రెడ్డి,వి6 విలేఖరి రహీం జనం సాక్షి విలేకరి శ్రీనివాస్,మైత్రి విలేకరి బరిగెల రమేష్,తదితరులు పాల్గొని శ్రీధర్ పంతులుకు స్వీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ సీతారామాంజనేయ దేవాలయంలో హోమం



చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 28 : వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్ఠా మహోత్సవాలలో భాగంగా రెండో రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో ?వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా ?స్థాపిత దేవతల హోమాలు,మూల మంత్ర, హవనాలు ,సాయంత్రం మూలమంత్ర హోమాలు దాన్యాధివాసము,ఫలాదివాసము, పుష్పదివాసము , ఫిర్యాదివాసము హారతి మంత్రం పుష్ప తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హోమ పూజాకార్యక్రమంలో ఎస్సై ఆవుల తిరుపతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.గ్రామం నుండే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ నిర్వాహకులు మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,గ్రామ పెద్దలు,యువకులు భక్తులు పాల్గొన్నారు.

## అగ్రహారం శ్రీ జోడాంజనేయస్వామిని దర్శించుకున్న సిరిసిల్ల డి.ఎస్.పి



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 : సిరిసిల్ల జిల్లా అగ్రహారం శ్రీ జోడాంజనేయ స్వామి ని సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్రచారి మంగళవారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ పూజారి చెన్నోజుల లక్ష్మణ శర్మ ఈ సందర్భంగా శ్రీ జోడాంజనేయ స్వామికి ప్రత్యేకపూజలు చేసి వారి పేరిట అర్చనలు హారతినిచ్చి డి.ఎస్.పి నాగేంద్ర చారికి ఎల్లారెడ్డిపేట సిఐ ఓ వెంకటేష్‌కు తీర్థ ప్రసాద వితరణ చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఇరువురికి ఆశీర్వచనం చేశారు.

# కేసులలో సమగ్ర విచారణ చేపట్టాలి

**-నిందితులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి**
**-ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని దొంగతనం కేసులు చేధించాలి**
**-ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల రక్షణ,డ్రగ్స్ అడ్డుకట్టపై విస్తృతంగా అవగాహన కల్పించాలి**
**-జిల్లా ఎస్పి మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 :** జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా పోలీస్ స్టేషన్ వారీగా పెండింగ్ కేసులు,నిందితుల అరెస్టులు,దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు.ఇప్పటివరకు నమోదైన కేసులు,పెండింగ్లో ఉన్న పాత కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎస్పీ గారు వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.నమోదైన ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని ,పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలన్నారు. ప్రాసిక్యూషన్లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను తప్పించుకుని తిరుగుతున్న నిందితులపై పకడ్బందీగా అమలు చేయాలనలన్నారు.దొంగతనాల నివారణ,కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని కేసులు చేదించి రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తు ప్రజలను, వ్యాపారస్థులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల రక్షణ మరియు డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా నిర్వహిస్తు న్న వారోత్సవాల సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణా మాలు,అలాగే పిల్లల రక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశిం చారు.అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,పెట్రోలింగ్ చేసే సమయాల్లో ఆకస్మికంగా రౌడి,హిస్టరీ షీట్స్ కలిగి ఉన్న వారిని తనిఖీ చేయాలని ఆదేశించారు.గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణయే లక్ష్యంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలనిమద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదలకు కరణం అయ్యే వారిపట్ల కఠినంగా వ్యవహరించాల న్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.



# మే డేను జయప్రదం చేయండి : ఏఐటీయూసీ పిలుపు

**-భూపాలపల్లి గనులపై పోస్టర్ల ఆవిష్కరణ**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 28 :** కార్మికుల హక్కుల పోరాట దినమైన మే డే వేడుకలను కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఏ. ఆసిఫ్ పాషా పిలుపునిచ్చారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5 ఇంక్లైన్ గనితో పాటు కేటీకే 2, 6, 8 మరియు ఓసీ-3 గనులపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భం గా ఆసిఫ్పాషా మాట్లాడుతూ.. చారిత్రక నేపథ్యం: 140 ఏళ్ల క్రితం చికాగోలో కార్మికులు చేసిన ప్రాణత్యాగాల ఫలితం గానే నేడు 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తుచేశారు. హక్కుల రక్షణ: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ర్యాలీకి ఆహ్వానం: మే డే సందర్భంగా భూపాలపల్లిలో ఏఐటీయూసీ నిర్వహించే భారీ ర్యాలీకి కార్మికులందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.పిట్ సెక్రటరీ వి. రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ నారాయణ మూర్తి, టెక్నికల్ స్టాఫ్ ఇంఛార్జ్ రఘు, మైన్స్ కమిటీ సభ్యులు తిరుపతి రెడ్డి, సమ్మి రెడ్డి, నారాయణ రెడ్డి, అఖిల్, ఇతర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# జనన గణన విధులు సక్రమంగా నిర్వహించాలి

**-తూము రవీందర్ పటేల్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :** జనన గణన విధులు సక్రమంగా నిర్వహించాలి అని అంతర్గాం తహిసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో జనగణన నమోదు ప్రక్రియపై ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపీసీ, మిలీనియం హాల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాకు చెందిన మాస్టర్ ట్రైనర్లు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు జనగణన విధానంపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణలో అధికారులు ప్రాక్టికల్ విధానాలతో పాటు ఆన్లైన్ డేటా నమోదు పద్ధతులను వివరిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు.ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా జనగణన పరిపాలన సౌలభ్యానికి కీలకమని అన్నారు.2021లో నిర్వహించాల్సిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదా పడిందని... ఈ సంవత్సరం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జనగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నాయని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో జనగణన నిర్వహణకు సంబంధించి అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఒక్క అంతర్గాం మండలం లోనే యాభైకి పైగా అధికారులు జనగణనలో పాల్గొని వివరాలను ఆన్లైన్లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను అధికారులకు అందించాలని ఆయన సూచించారు.

## కుమార్ గన్నర్స్ టీం ఘన విజయం



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఏప్రిల్ 28 :** కమాన్పూర్ మండల కేంద్రం లో జరుగుతున్న కేపీఎల్ క్రికెట్ పోటీల్లో మంగళవారం దుద్దిళ్ల సైన్యం క్రికెట్ జట్టుపై కుమార్ గన్నర్స్ విజయం సాధించింది.కేవలం 11మంది క్రీడాకారులు ఆడాల్సి ఉండగా 9మంది ప్లేయర్స్ ఆడి ఘన విజయం సాధించారు.ముందుగా బ్యాటింగ్ చేసిన కుమార్ గన్నర్స్ 84 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన దుదిల్ల సైన్యం 9 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది.దీంతో కుమార్ గన్నర్స్ 11 పరుగులతో విజయం సాధించింది.ఈ మ్యాచ్ కీ పొనగంటి దీపక్ 49 పరుగులు చేసి మ్యాచ్ కీ ప్రాణం పోసాడు నాటౌట్ గా నీల్చాడు.అ జట్టుకు కెప్టెన్ రఫీక్ సోహెల్ ఆడిన ప్లేయర్స్ అందరికి అభినందించారు.కుమార్ గన్నర్స్ జట్టులో సందీప్ 9పరుగులు,త్రినాథ్ 6,మనీ నాలుగు,పొన్నగంటి దీపక్ 49,రఫీ రైడర్ ఎనిమిదిపరుగులు సాధించారు. అలాగే సైన్యంలో రాజేందర్ 11,ప్రవీణ్ బర్ల 5,నరేష్ 7, సాదిక్ 15, రామ్ రెడ్డి 10, వంశీ 11, రెబల్ రాజు 3, చందు 9 పరుగులు చేశారు. గెలుపొందిన కుమార్ గన్నెరసును పలువురు ప్రశంసించారు.

## డంపింగ్ యార్డ్ వద్దంటూ ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుల నిరసన




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 28 :** హుజరాబాద్ లో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు మెడికల్ షాపుల, ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు మంగళవారం హుజరాబాద్ లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ ముక్క కృష్ణమూర్తి మాట్లాడుతూ డంపింగ్ కం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ తో హుజురాబాద్ లో కాలుష్యం తీవ్రమవుతుందని, ప్రజల ప్రాణాలకు ముప్పుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు మహిళలు వృద్ధుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దీన్ని వెంటనే రద్దు చేయాల్సిన అవసరం ఉందని, బాధ్యతాయుతమైన వైద్యులుగా తమ ఈ విషయాన్ని చెప్తున్నామని అన్నారు. వాయు కాలుష్యం జల కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడతారని ప్రభుత్వం వెంటనే దీని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, వైద్యులు జగదీశ్వర్, ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు రాజేశం, శ్రీనివాస్ రెడ్డి, పాపిరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ భవేష్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి, నిర్మల్, ఏప్రిల్, 28 :** నిర్మల్ జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ భవేష్ మిశ్రాను జిల్లా ఎస్పీ.జానకి షర్మిల, ఈరోజు కలెక్టర్ కార్యాలయంలోని వారి ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ కలెక్టర్కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ను కలిసిన వారిలో జిల్లా ఎస్పీ.జానకి షర్మిలతో పాటు, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు మల్లేష్,సమ్మయ్య,ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# స్వీయ గణనలో వివరాలు నమోదు చేసుకోవాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్ 28 :** ప్రజలు స్వీయ జనగణలలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే గండా సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. క్యాంపు కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా జనగణనను స్వీయ భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు నమోదు చేసుకున్నారు. ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా జనగణన స్వీయ గణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా మంగళ వారంశాసన సభ్యులు క్యాంపు కార్యాల యంలో స్వీయ గణన ప్రక్రియను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే10వతేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు .ప్రజలు స్వీయ గననలో తమ వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని అన్నారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ కొరకు https://se.census.gov.in లింక్ ఓపెన్ చేసి మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఓటిపి నమోదు చేసి జిల్లా, పట్టణం, గ్రామం, పిన్ కోడ్ నమోదు చేయాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా స్వీయ గననలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లలో మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరుగుతుందని తదుపరి మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని,ఎన్యూమ రేటర్లుకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన సమయంలో వచ్చిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచు కోవాలని తెలిపారు. జిల్లా ప్రజలు అందరూ జనగణన కార్యక్రమంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ జవహర్, డిప్యూటీ ఎస్ఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కైవసం చేసుకున్న కరాటే మాస్టర్ చందు

**-20 నిమిషాల్లో 40సార్లు కరాటే కటా ప్రదర్శనతో అరుదైన ఘనత**
**-ప్రపంచ వేదికపై మెరిసిన స్థానిక కరాటే మాస్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :** పెద్దపల్లి జిల్లా గోదావరి ఖని ఫైవ్‌ఇంక్లైన్ ఏరియాకు చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ వ్యవ స్థాపకుడు,కరాటే మాస్టర్ పసునూటి చందు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించారు. ఈనెల 26న హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కటా ప్రోగ్రాంలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది పాల్గొనగా, చందు కేవలం 20 నిమిషాల్లో 40సార్లు కరాటే కటా ప్రదర్శన చేసి వరల్డ్ రికార్డ్ సాధించి గిన్నిస్ బుక్‌లో తన పేరు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ.. చిన్నప్పటినుండి కరాటే పై ఆసక్తి, నిరంతరం సాధన చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నానని, క్రమశిక్షణ, పట్టుదల, గురువుల మార్గదర్శకత ఉంటే ఎవరైనా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. కాగా చందు ఈ ఘనత సాధించడంపట్ల ఎస్ఎఫ్కెఐ ఇండియా చీఫ్ రచ్చ శ్రీను బాబు, పెద్దపల్లి జిల్లా కరాటే డూ అసోసియేషన్ మాస్టర్లు పసునూటి శంకర్, తగరపు శంకర్, కరాటే శ్రీనివాస్, ఒడ్డెపల్లి సురేష్, మంథని నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# రైతులకు డీజిల్ కొరత లేకుండా చూడాలి

**-బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ ఏప్రిల్ 28 :** రాష్ట్రంలో వరి కోతలు జోరుగా కొనసాగుతున్న నేపథ్యంలో డీజిల్ కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కోత కొచ్చిన వరి పంటను సమయానికి కోయడం, తరలించడం కోసం డీజిల్ అత్యవసరమని, కానీ ప్రస్తుతం పెట్రోల్ బంకుల్లో సరిపడా డీజిల్ అందుబాటు లో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డీజిల్ కొరతతో కోత యంత్రాలు హార్వెస్టర్లు ట్రాక్టర్లు నిలిచిపోయాయని, పంట పొలాల్లోనే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని కొండల్ రెడ్డి వివరించారు. ఇది రైతులకు ఆర్థిక నష్టాలను మిగల్చే ప్రమాదం ఉందని అన్నారు. ముఖ్యంగా చిన్న, సన్న కారు రైతులు డీజిల్ దొరకక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి డీజిల్ సరఫరాను పెంచి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వరి కోతల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఉందన్నారు.



## మలేషియాలో గుండెపోటుతో

# గొల్లపల్లి వాసి మృతి

**-మృతి చెందిన పొన్నాల వెంకటరెడ్డి**
**-కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ కొండ రమేష్ గౌడ్,ఉప సర్పంచ్ పొన్నాల మణెమ్మ**
**-మలేషియా నుండి మృతదేహాన్ని త్వరగా తెప్పించాలని పొన్నం ప్రభాకర్,కేటీఆర్ లను కోరిన సర్పంచ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పొన్నాల వెంకటరెడ్డి బ్రతుకుతెరువు నిమిత్తమై మలేషియా వెళ్లగా మంగళవారం ఉదయం వేకువజామున సుమారు 5 గంటల ప్రాంతంలో గుండెపోటుకు గురై మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఇట్టి విషయం తెలుసుకున్న సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యే కేటీఆర్ లకు విషయం తెలియజేసి మలేషియా నుండి మృతదేహం త్వరగా స్వగ్రామానికి వచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# హుజురాబాద్ మునిసిపల్ కో ఆప్షన్ సభ్యుడికి అభినందనల వెల్లువ



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 28 :** హుజురాబాద్ మునిసిపాలిటీ కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన గొట్టె జమదగ్నిని పలువురు అభినందించారు. శంకరపట్నం మండలం ఆముదాల పల్లి గ్రామానికి చెందిన జమదగ్ని అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించారు. కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తిని నిబద్ధతతో నిర్వహించారు. తదనంతరం ప్రమోషన్ పై హుజురాబాద్ ఎంఈఓ గా కూడా పనిచేసే ఉద్యోగ విరమణ చేశారు. హుజురాబాద్ లో అన్ని వర్గాల ప్రజలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఆయన కుమారుడు డాక్టర్ శ్రవణ్ కుమార్ హుజురాబాద్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ సిఫార్సు మేరకు ఆయనను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఓ ఆప్షన్స్ సభ్యునిగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా గొట్టే జమదగ్ని మాట్లాడుతూ.. తన ఎన్నికకు చేసిన కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని, కౌన్సిలర్ల మద్దతుతోనే తాను గెలుపొందాలని వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. కో ఆప్షన్ సభ్యునిగా సమస్యల పరిష్కారానికి ధనవంతు కృషి చేస్తానని అన్నారు. కోఆప్షన్ సభ్యునిగా ఎన్నికైన జమదగ్నిని కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ కొండా గణేష్, విశ్రాంత ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎండి ఉస్మాన్ పాషా, విశ్రాంత ఉపాధ్యాయుడు గంజి జయ వర్ధన్, మల్లేశం, ఓంశాంతి రాజయ్య, ఉపాధ్యాయుడు సదానందం, బుర్ర నాగరాజు, కోలే కళ్యాణ్ కుమార్, మంచికట్ల అరుణ్, శివ, పెండోట కృష్ణమోహన్, చొల్లేటి గంగాధర్, బుర్ర నటరాజ్ తదితరులు అభినందించారు.

# భక్తుల నమ్మకం.... కోరినకోర్కెలు తీర్చే శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఏప్రిల్, 28 :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ మల్లన్న గుట్ట హరిహర క్షేత్రంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. భక్తుల కొరకు ఆలయ ధర్మకర్తలు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. పూజానంతరం భక్తులకు అన్నదాన సత్రము కూడా ఏర్పాటు చేశారు. భక్తులు మన నిర్మల్ జిల్లా కాకుండా వివిధ జిల్లాల నుండి తండోపతండాలుగా ప్రతి మంగళవారము స్వామివారి దర్శనానికి ఉదయం నాలుగు గంటల నుండి ఆలయానికి చేరుకోవడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ధర్మకర్తలు శ్రీ అల్లోల. వినోదమ్మ మురళీధర్ రెడ్డి, ఆలయ గురుస్వామి మూర్తి, సామల వేణుగోపాల్ రెడ్డి, గంద్రత్ రమేష్,యువరాజు, చించోలి శంకర్, కోట గంగాధర్, నాంపల్లి సంతోష్,దేవదాస్,రాజేశ్వర్, దేవేందర్ రెడ్డి,పురుషోత్తం,రాకేష్ గౌడ్,హన్మంతురెడ్డి ,భక్తులు పాల్గొన్నారు.



# వైభవంగా నారసింహుని వసంతోత్సవ వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రంలో మంగళ వారం రాత్రి లక్ష్మీనార సింహుని వసంతోత్సవ వేడుకలు వైభ వోపేతంగా జరిగాయి. క్షేత్రంలో నిర్వ హిస్తున్న శ్రీలక్ష్మీనరసింహ నవరాత్రి ఉత్సవాలలో అంతర్భాగంగా దేవస్థానంలోని ప్రధానాలయాలైన శ్రీయోగా నంద,ఉగ్ర నారసింహాలయాల లో మంగళ వారం రాత్రి పల్లవోత్సవం, వసంతోత్సవం, పుష్పోత్సవం, నానావిధ ఫల రసోత్సవాది వేడుకలను సనాతన సాంప్రదాయ వేదోక్త రీతిలో నిర్వహించారు. దేవస్థానం ఏసి,ఇఓ శ్రీనివాస్ సంకటాల, మార్గదర్శకత్వంలో ప్రధానాలయాల అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, నేరేళ్ళ శ్రీనివాసాచార్య, నరసింహ మూర్తి, వంశీ, విజయ్, అశ్విన్ కుమార్ ఆధ్వర్యంలో ఆస్థాన వేద పండితులు రమేశ శర్మ, సంపత్ శర్మ, రాజ గోపాల్ శర్మ, వేద పండితులు పాలేపు ప్రవీణ్ శర్మ, తాడూరి బాల కిష్టయ్య శర్మ బలరాం శర్మ, సంగన భట్ల నరసింహ మూర్తి రాత్రి నానావిధ ఫల. రసాలతో, సుగంధ ద్రవ్యాలతో, స్వాముల ఉత్సవ మూర్తులను దేవస్థానంలో ప్రత్యేకంగా



తీర్చి దిద్దిన వేదికపై ఉంచి, ఉపనిషత్ మంత్రాలతో విధివిధాన అభిషేకాది కార్యక్రమాలను నిర్వహించారు. వనవాసంలో ఉన్న విధంగా, యోగానంద, ఉగ్ర నారసింహ మూర్తులను పల్లవాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సర్వాంగ సుందరంగా అలంకృతుల జేసి, వృక్ష స్వరూపులైన నారసింహ మూర్తులను పూజించారు.

**భక్తిశ్రద్ధలతో హన్మాన్ పావు మండల దీక్షలు**

పవిత్ర గోదావరి నదీ తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రం మంగళ వారం హన్మాన్ భక్తజ నంతో నిండి పోయింది. వైశాఖ కృష్ణ దశమి నిర్వహించనున్న ఆంజనేయ జయంతి వరకూ 11రోజులు రోజుల పాటు హన్మాన్ పావు మండల దీక్షలు స్వీకరించడానికి సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్త, యాత్రికజనం భగవన్నామ స్మరణలతో, జయజయ ధ్వనాలతో క్షేత్రంలో భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. ఉదయాత్పూర్వం నుండే దూర ప్రాంతాలనుండి ప్రయి వేటు వాహనాలు, బస్సులలో క్షేత్రానికి చేరుకున్న భక్తులు, పవిత్ర గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, దేవస్థానంకు నూతన దీక్షా వస్త్రాలతో చేరుకున్నారు. విశేషించి దేవస్థానం లోని ప్రసన్నాంజనేయ మందిర ప్రాంగణాన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఒద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్ ఆధ్వర్యంలో హన్మాన్ భక్తులు మాల ధారణం, మంత్రోపదేశాలను పొందారు. అనంతరం స్వామి ప్రత్యేక పూజాదికాలాలలో పాల్గొన్నారు.మండల దీక్షలు తీసుకున్న హన్మాన్ దీక్షాపరులైన భక్తులు, ఇదివరకే మండల, అర్ధ మండల దీక్షలు స్వీక రించిన భక్తులతో ఆంజనేయ ఆలయ ప్రాంగణం భక్తజన సమ్మర్ధమైంది. నరసింహ నవరాత్రి వేడుకలలో మంగళ వారం పెద్ద సంఖ్యలో భక్తులు దేవ స్థానానికి విచ్చేశారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ శర్మ. ఆలయ అర్చకులు వొద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్ లు ప్రసన్నాంజనేయునికి ప్రత్యేక అభిషేకాలు నిత్యవిధి పూజలు, అర్చనలు గావించారు. సిబ్బంది, కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఏప్రిల్, 28 :**

ఈ రోజు నిర్మల్ జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన భవేష్ మీశ్రాని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ,ఎఎంసి చైర్మన్ సోమ భీంరెడ్డి, సారంగాపూర్ ఎఎంసి చైర్మన్ అబ్దుల్ హాది, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ని శాలువ తో సత్కరించి బొకే ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతం పలికారు.

## డీపీఆర్ఓకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ అభినందనలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 :** జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఏడుకొండలు ఇటీవల బాధ్యతలు స్వీకరించగా.. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డీపీఆర్ఓ ఏడుకొండలుకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### అంగరంగ వైభవంగా బాకూరుపల్లి


# శ్రీజగదాంబ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

**-అమ్మవారిని దర్శించుకున్న ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు**

**-అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఒడి బియ్యం సమర్పించుకున్న గిరిజన మహిళలు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 :** ఎల్లారెడ్డిపేట మండలం బాకూరుపల్లి తండా గ్రామంలో శ్రీ జగదాంబ అమ్మవారి మూడో వార్షి కోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా మంగళవారం జరిగాయి.గ్రామ పురోహితులు బుగ్గ ఆంజనేయులుశర్మ బుగ్గ శ్రీనివాస్‌శర్మ భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం గణపతి పూజ విశేష పూజ నవగ్రహ పూజ ప్రధాన కలశ స్థాపన పూజ హోమాలు పంచసూక్త హోమం బలిహరణ పూర్ణ హుతి అమ్మవారికి మహా నివేదన కన్నుల పండుగగా నిర్వహించారు, అమ్మవారికి గిరిజన మహిళలు భక్తిశ్రద్ధలతో ఒడి బియ్యం సమర్పించు కున్నారు, గిరిజనుల సాంప్రదాయం ప్రకారం శ్రీ జగదంబ అమ్మవారికి ఎంతో పవిత్రంగా పెద్ద మట్టి కుండల్లో నీళ్లతో వారివారి ఇళ్ళ నుండి గుడికి ఊరేంగింపుగా తెచ్చి అభిషేకాలు నిర్వ హించారు.అనంతరం తీపి వంటలను సమర్పించుకున్నారు.డి జే పాటలతో డోల్ చప్పుల్లతో బంజారా పాటలతో గిరిజనులు నృత్యాలు చేస్తూ గిరిజన సంప్రదాయంతో ఎంతో వైభవంగా కార్యక్రమాలను నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా రాజు నాయక్ మాజీ సర్పంచ్ మంజుల రాజు నాయక్ ఉపసర్పంచ్ మోహన్ నాయక్ జస్వంత్ నాయక్ తండా పెద్దలు చంద్రునాయక్ జగన్ నాయక్ లింగం నాయక్ రాములనాయక్ లాల్య నాయక్ యూత్ నాయకులు గణేష్ జవహర్ భాస్కర్ గిరిజన మహిళలు పాల్గొన్నారు, శ్రీ జగదాంబ అమ్మవారిని కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు దర్శించుకొని ముక్కులు చెల్లించు కున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్త జనానికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.



## సర్పంచ్‌ని పరామర్శించిన తోటి సర్పంచులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 28 :** కమాన్‌పూర్ మండలం గొల్లపల్లి సర్పంచ్ షీలారపు మల్లయ్యను పలువురు సర్పంచులు పరామర్శించారు. ఇటీవల మల్లయ్య కంటి శస్త్రచికిత్స జరిగిన సందర్భంగా,ఆయనను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కమాన్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,పేరపల్లి సర్పంచ్ బొంగోని సదయ్య గౌడ్, రొంపికుంట సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ , సిద్ధిపల్లె సర్పంచ్ మహేష్ ,నాగారం సర్పంచ్ పొనగంటి కుమార్, నాగారం ఉపసర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల రాజయ్యడపొలిదాసరి రవి(ఫీల్డ్ అసిస్టెంట్) మరియు ఇతరులు పాల్గొన్నారు.

# అంబలి ఆకలి తీరుస్తుంది



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 28 :** అంబలి ఆకలి తీరుస్తుంది అని సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రంలో ఆయన పలువురికి అంబలిని అందించడం జరిగింది.మంగళవారం కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన సముద్రాల వేణుగోపాల చార్యులు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అంబలిని చత్రపతి శివాజీ యూత్ అంబలి కేంద్రం ద్వారా అంబలి ని పలువురికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ మాజీ అధ్యక్షుడు జంగిపల్లి సతీష్,సాన సురేష్ కుర్మా,చాట్ల గట్టయ్య ,సొల్లు నరసయ్య, రవి పాల్గొన్నారు.